విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య
www.suryaa.news

PRABHATA SURYA
ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
8-1-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 129

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు?

తెలంగాణలో ఇటీవలే గ్రామ పంచాయతీ ఎన్నికలు సమమర్థంగా నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. తాజాగా మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించింది. ఈ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) కసరత్తు చేస్తోంది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది.

- అధికారులను సన్నద్ధం చేసిన కమిషనర్
- కలెక్టర్లు, అఅధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- ఓటర్ల జాబితాల సవరణ, అభ్యంతరాలపై షెడ్యూల్
- ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశం




**హైదరాబాద్, ప్రభాత సూర్య:** ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్, కార్పొరేషన్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల పక్రియ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలు, టైమ్‌లైన్స్‌పై కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. అందుకోసం బుధవారం జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం

2లో

## విషాదాంతం అయిన ప్రేమజంట జీవితం

ఉరేసుకుని ప్రేమికురాలు బలవన్మరణం

తట్టుకోలేక ప్రియుడు కూడా ఆత్మహత్య

ఇరు కుటుంబాల్లో పెను విషాదం

2లో

# కెసిఆర్ అప్పులు చేసింది నిజమే

ఆ అప్పులు తెలంగాణ అభివృద్ధి కోసమే

సిఎం రేవంత్ ఫ్రస్టేషన్‌లో ఉన్నాడు

కొత్త పల్లవి అందుకున్న బిఆర్ఎస్ నేత కెటిఆర్



తెలంగాణకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అద్భుతమైన ప్రాజెక్టులు తీసుకొచ్చారని కెటిఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ అప్పు చేసిన మాట వాస్తవమేనని కేటీఆర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అయితే చేసిన అప్పు తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కోసం వినియోగించారని వివరించారు. ఇందులో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదన్నారు.

**ఖమ్మం, ప్రభాత సూర్య:** ఇకపోతే సీఎం రేవంత్ రెడ్డి తీవ్రమైన ఫ్రస్టేషన్‌లో ఉన్నారని కెటిఆర్ అన్నారు. ఆయనలో అంత ఫ్రస్టేషన్ ఎందుకో తనకు అర్థం కావడం లేదని తెలిపారు. సెక్యూరిటీ వాళ్ళతో పాటు పోలీసుల్ని సైతం ఆయన కొడుతున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి ప్రస్టేషన్‌లో ఉన్నాడని.. అరుస్తున్నాడు.. కొడుతున్నాడు.. రేపు ఎవరినైనా కరుస్తాడేమో జాగ్రత్త' అంటూ సీఎం భార్య గీతకు ఈ సందర్భంగా కేటీఆర్ హితవు పలికారు.

2లో



## సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్

ప్రపంచ పర్యాటకంగా తెలంగాణ అభివృద్ధి

అధికారులతో కలసి సమీక్షించిన మంత్రి జూపల్లి

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** ఈ సంక్రాంతి పండుగను సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు అనుగుణంగా ఘనంగా జరుపుతున్నామని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 13 నుంచి 17 వరకు 'కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్' పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## చైనా, రష్యాల, క్యూబాలతో దోస్తీ కట్ చేసుకో

వెనిజువెలా కొత్త అధ్యక్షురాలుకు ట్రంప్ హెచ్చరికలు

కోడై కూస్తున్న అంతర్జాతీయ మీడియా

**వాషంగ్టన్, ప్రభాత సూర్య:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండో దఫా పాలనలో విదేశాంగ విధానం ద్వారా తన ఆకాంక్షలను తీర్చుకునే పనిలో పడ్డారు. రాత్రికి రాత్రి వెనెజువెలాపై కమాండో దాడి జరిపి



2లో

## 50 కోట్ల జిఎస్టీ పన్ను ఎగవేత

ఆరెంజ్ డైరెక్టర్ సునీల్ కుమార్ అరెస్ట్

ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ఎంపి చేతన్ కూడా అరెస్ట్

2లో

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంటూ దుష్ప్రచారం

- ప్లాంట్ భూములు ఎవ్వరికీ కేటయించేది లేదు
- భోగాపురం క్రెడిట్ కావాలంటే వైకాపా తీసుకోవచ్చు
- అన్ని వైఫల్యాల క్రెడిట్ కూడా తీసుకుంటే మంచిది
- మీడియితో లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు





## డైలీ సీరియల్‌లా ఫోన్ ట్యాపింగ్ విచారణ

అన్ని వేళ్లూ ఒకేవైపు చూపిస్తున్నా చర్యలేవీ

అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ పారిపోయింది

బిజెపి మాత్రమే సమర్థ విపక్షంగా పనిచేసింది

మెదక్ ఎంపి రఘునందన్ రావు

2లో

## పోలవరం 87 శాతం పనులు పూర్తి

అధికారులతో కలిసి పనులు పరిశీలన

మిగిలిన పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశం

పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించిన చంద్రబాబు

**అమరావతి, ప్రభాత సూర్య:** పోలవరం ప్రాజెక్టులో 87 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని.. గడువులోగా మిగిలిన పనులన్ని పూర్తి చేయాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఎడమ కాలువ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆయన సూచించారు.కుడి



# 50 కోట్ల జీఎస్టీ పన్ను ఎగవేత

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** జీఎస్టీ పన్ను ఎగవేత కేసులపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ హైదరాబాద్ జోనల్ యూనిట్ దాడులను మరింత ముమ్మరం చేసింది. డేటా అనలిటిక్స్, అంతర-ఏజెన్సీ సమన్వయంతో సేకరించిన ప్రత్యేక సమాచారంతో, భారీ స్థాయిలో జరుగుతున్న అంతర్రాష్ట్ర పన్ను మోసాల వెనుక ఉన్న కీలక వ్యక్తులపై చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జీఎస్టీ చట్ట ఉల్లంఘనలకు పాల్పడ్డ ఇద్దరు ప్రముఖ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లను డీజీజీఐ అధికారులు అరెస్టు చేశారు. జనవరి 6న జరిగిన ఈ అరెస్టులు పన్ను మోసాల తీవ్రతను మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. మెసర్స్ ఆరెంజ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ప్రయాణికుల నుంచి వసూలు చేసిన రూ.28.24 కోట్ల జీఎస్టీని గడువు ముగిసిన మూడు నెలలు గడిచినా ప్రభుత్వ ఖజానాకు జమ చేయకుండా అక్రమంగా దాచుకున్నట్టు దర్యాప్తులో వెల్లడైంది. అదే విధంగా, మెసర్స్ ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చేతన్ ఎన్ రూ.22 కోట్ల మేర నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసానికి సూత్రధారిగా వ్యవహరించినట్టు డీజీజీఐ గుర్తించింది. ఈ ఇద్దరిపై సీజీఎస్టీ చట్టం నిబంధనల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్టు అధికారులు తెలిపారు. సంఘటితంగా జరుగుతున్న పన్ను మోసాలపై నిరంతర ఒత్తిడి కొనసాగించేందుకు ఈ చర్యలు తీసుకున్నామని డీజీజీఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ స్పష్టం చేసింది. పన్ను చెల్లింపుదారులు చట్టాన్ని గౌరవిస్తూ వ్యవహరించాలని, జీఎస్టీ ఎగవేతకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని డీజీజీఐ హెచ్చరించింది.

# విషాదాంతం అయిన ప్రేమజంట జీవితం

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** ప్రియురాలి మరణాన్ని తట్టుకోలేక ప్రియుడు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. మంగళవారం రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లిలో పూజ అనే 17 ఏళ్ల యువతి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తమ బిడ్డ ఆత్మహత్యకు కారణం అదే గ్రామానికి చెందిన సిద్దగోని మహేష్ అని మృతురాలి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం మహేష్ కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణపల్లె సమీపంలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని.. నిప్పంటించుకుని తీవ్ర గాయాలతో మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలో కూడా వీరిద్దరు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడి కోలుకున్నారు. గత కొంతకాలంగా మహేష్, పూజ ప్రేమించుకున్నట్లు సమాచారం. ఇలా ప్రేమ కారణంగా అనేక మంది యువతీ యువకులు క్షణికావేశంలో ప్రాణాలు తీసుకుంటున్నారు. కొందరు హత్య చేస్తుండగా.. మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రేమలో మోసపోయామని కొందరు, పెద్దలు ఒప్పుకోలేదని మరికొందరు ఇలా తమ నూరేళ్ల జీవితాన్ని అర్ధాంతరంగా ముగిస్తున్నారు. :వారిద్దరు ఒకరినొకరు ప్రేమించుకున్నారు. జీవితాంతం కలిసి జీవించాలని కలలు కన్నారు. అందుకు పెద్దలు ఒప్పుకోలేదు. దీంతో ఒకరు లేకుండా మరొకరు ఉండలేక చావే శరణ్యమని భావించారు. ఉరేసుకొని ప్రియురాలు పెట్రోల్ పోసుకొని నేడు ప్రియుడు ఇద్దరు బలవన్మరణానికి పాల్పడ్డారు. క్షణికావేశంతో రెండు నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. దీంతో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.రంగారెడ్డ జిల్లా యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో పోతురాజు అలివేలు కూతురు పోతురాజు పూజ (16)అనే విద్యార్థిని ఇబ్రహీంపట్నంలోని కార్తికేయ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. పూజా తండ్రి పదహారేళ్ల క్రితం మృతి చెందడంతో అప్పటినుంచి తన తల్లి అలివేలు కుమారుడు కుమార్తె ఇరువురిని పెంచి పోషించింది. అదే గ్రామానికి చెందిన సిద్ధగోని యాదయ్య కుమారుడు సిద్ధగోని మహేష్ (20) గత నాలుగు ఐదు నెలలుగా ఒకరినొకరు ప్రేమించుకుంటున్నారు. విషయం ఇరు కుటుంబాల్లో తెలవడంతో వీరిని గత కొన్ని రోజులుగా కలుసుకోకుండా చేశారు.దీంతో ఇటీవలే మహేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు. కొన్ని రోజులు దవాఖానాలో చికిత్స పొంది ప్రాణాలతో బయటపడ్డాడు. మహేష్ పురుగుల మందు తాగిన విషయాన్ని తెలుసుకున్న పూజ సైతం మందు తాగి ఆత్మహత్య చేసుకోవడానికి యత్నించింది. ఆమె సైతం ప్రాణాలతో బయటపడింది. పెళ్లి చేసుకోకుంటే చస్తానని మహేష్ ఫోన్ చేసి చెప్పడంతో...పూజ మానసిక ఒత్తిడికి గురైంది. తన ప్రియుడు ఆత్మహత్య చేసుకుంటాడేమోనని దిగులుతో తానే మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉదయం ఎనిమిది గంటలకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పూజ మృతి చెందడంతో గ్రామంలో కొద్దిసేపు ఆందోళన నెలకొంది. పోలీసుల రంగప్రవేశంతో పూజ మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. సాయంత్రం మృతదేహాన్ని తీసుకొచ్చి పూడ్చిపెట్టారు. పూజ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న మహేష్ బుధవారం హయత్ నగర్ పరిధిలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో అటు పూజ ఇటు మహేష్ ఆత్మహత్య చేసుకుని చనిపోవడంతో మేడిపల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఇరు కుటుంబాలలో రోదనలు మిన్నంటాయి. ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంటూ దుష్ప్రచారం

**విశాఖపట్నం, ప్రభాత సూర్య:** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. ఈ స్టీల్ ప్లాంట్ భూములు విషయంలో ఎవరైనా స్టేట్‌మెంట్ ఇచ్చారా? అని విలేకర్లను ఆయన సూటిగా ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ భూములను వాటి అవసరాలకు తప్ప, మరే ఇతర అవసరాలకు వినియోగించ లేదని.. వినియోగించబోమని ఆయన స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో నడవాలని.. అందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా లోకేశ్ పిలుపు నిచ్చారు. బుధవారం విశాఖపట్నంలో మంత్రి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు ఆయన జవాబిచ్చారు. భోగాపురం విమానాశ్రయం క్రెడిట్ కోసం ఎవరూ పోరాటాలు చేయడం లేదని లోకేశ్ పేర్కొన్నారు. ఎర్ర బస్సు రాని ప్రాంతానికి ఎయిర్ పోర్టు ఎందుకని గతంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో జీఎంఆర్‌కు ఇచ్చిన భూములను వెనక్కి తీసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ ఆ భూములను జీఎంఆర్‌కు కేటాయించామని వివరించారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ క్రెడిట్ కావాలంటే తీసుకోవచ్చంటూ వైసీపీ వాళ్లకు లోకేశ్ సూచించారు. చిత్తూరు జిల్లా నుంచి అమర్ రాజా బ్యాటరీస్ వెళ్లగొట్టిడం, పీపీలు రద్దు, పలు కంపెనీలను రాష్ట్రం నుంచి పంపేయడం, ఆఫీస్ అద్దాలు పగలగొట్టడం వంటి సంఘటనల క్రెడిట్ అంతా వైసీపీకే దక్కుతుందని లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఒకటి రెండు నెలల్లో విశాఖపట్నం వేదికగా గూగుల్ డేటా సెంటర్ పనులు ప్రారంభమవుతాయని లోకేశ్ చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్టు కనెక్టింగ్ రోడ్లపై దృష్టి సారించామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క 108 వాహనం ఆగలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చాలా 108 వాహనాలు ఆగిపోయాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.

# కెసిఆర్ అప్పులు చేసింది నిజమే

అధికార కాంగ్రెస్ పార్టీలోని అగ్రనేతలకు, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీలోని కీలక నేతల మధ్య మాటలు తూటాలు పేలుతున్న క్రమంలో కెటిఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ రెండు పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలతో మాటల వేడి బాగా పెరిగింది. తాజాగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బుధవారం హైదబారాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రైతుబంధు ఏమైందని ప్రశ్నిస్తే.. లాగులో తొండలు వదులుతాం అంటున్నారని మండిపడ్డారు. ఎప్పటికప్పుడు న్యూఢిల్లీ పోయి కప్పం కట్టి వస్తున్నారని విమర్శించారు. ఢిల్లీలో కప్పం కట్టకపోతే తన పదవి ఉండదని.. ఊడిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్‌కి తెలుసునన్నారు. తాను ఆంధ్రప్రదేశ్ వెళ్లి చదువుకుంటే తప్పు.. ఆయన మాత్రం ఆంధ్రాలోని భీమవరంకు చెందిన వ్యక్తిని అల్లుడిగా తెచ్చుకోవచ్చు నంటూ కేటీఆర్ వ్యంగ్యంగా పేర్కొన్నారు. తాను అమెరికాలో బాత్‌రూమ్‌లు కడుక్కుంటున్నానని అన్నారు. మరి అమెరికాలో మీ సోదరుడు జగదీష్ రెడ్డి కూడా ఉన్నాడని.. ఆయన తన ఇంట్లో ఆయనే



కడుక్కోవట్లేదా? అంటూ సీఎం రేవంత్‌ను ఈ సందర్భంగా కేటీఆర్ చురకలంటించారు. అమెరికాలో ఎవరింట్లో పనులు వాళ్ళే చేసుకుంటారని.. ఈ విషయం తెలయకుంటే తెలుసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఈ సందర్భంగా సూచించారు. ప్రజలు.. మిమ్మల్ని గెలిపించింది ఈ పనికిమాలిన డైలాగుల కోసం కాదని.. పనిచేసి చూపించాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన స్పష్టం చేశారు. యూరియా బస్తాల కోసం ప్రతి రోజు షాపుల ముందు రైతులు క్యూ కడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షాపుల్లో యూరియా లేనప్పుడు అందుకోసం రూపొందించిన యాప్‌లు ఏమి చేస్తాయంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. యూరియా అంశంలో యాప్‌ల సమస్య రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం కొత్త డ్రామాకు తెరలేపిందని విమర్శించారు. ఇప్పుడు కొత్తగా మళ్ళీ కార్డులు తీసుకు వస్తామని ప్రభుత్వం చెబుతుందన్నారు.

# డైలీ సీరియల్‌లా ఫోన్ ట్యాపింగ్ విచారణ

**మెదక్, ప్రభాత సూర్య:** ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ డైలీ సీరియల్‌లా సాగుతోందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం.రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం మెదక్‌లో రఘునందన్ రావు మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసు డైలీ సీరియల్‌లా సాగుతోందని వ్యంగ్యంగా అన్నారు. కొండను తవ్వి ఎలుకను ఈ సిట్ పడుతుందో లేదో అంటూ సందేహం వ్యక్తం చేశారు. డేటాను సర్వీస్ ప్రొవైడర్ల వద్ద తీసుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. నేడు కొండల్ రెడ్డి, రేపు ఆయన డ్రైవర్ ఇలా ఎన్నాళ్లు అంటూ? సిట్ వ్యవహారశైలిపై ఆయన కొంత అసహనం వ్యక్తం చేశారు. కర్త, కర్మ అన్ని ఒకరివైపే వేలు చూపిస్తున్నాయని.. కానీ ఆయనను పిలిచేందుకు భయపడుతున్నారంటూ రఘునందన్ పరోక్షంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ తతంగమంతా ఎన్నికల కోసం పిలుస్తున్నట్లుగా ఉందన్నారు. ꠹ూఎ꠹ు కాస్తా అఎ꠹ు(కాంగ్రెస్ ఇన్వెస్టిగేషన్ టీమ్)లా మారిందంటూ ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఫస్ట్ బాధితుడిని తానేనని గుర్తు చేశారు. మొక్కుబడిగా ఐదు రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించిం దంటూ రాష్ట్ర ప్రభుత్వంపై రఘునందన్ రావు మండిపడ్డారు. అసెంబ్లీని బాయ్‌కాట్ చేసి.. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పూర్తి వైఫల్యం చెందిందని విమర్శించారు. నీటి అంశాలపై చర్చకు పాలక పక్షం మీనమేషాలు లెక్కిస్తే.. బీఆర్ఎస్ పార్టీ భయపడి పారిపోయిందని పేర్కొన్నారు. తమ సంఖ్య తక్కువ ఉన్నా గట్టిగా పోరాడి.. పాలక పక్షాన్ని బీజేపీ నిలదీసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపి శాసనసభా పక్ష నేత మహేశ్వర రెడ్డిని అభినందిస్తున్నానని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుంటే.. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా సభలో లేరని ఆవేదన వ్యక్తం చేశారు.

# పోలవరం 87 శాతం పనులు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)


అనంతరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా జరుగుతున్న పనులపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. నిర్వాసితుల పునరావాసంతోపాటు ఆర్ అండ్ ఆర్ పనులపై దృష్టి కేంద్రీకరించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మే మొదటి వారంలో మళ్లీ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను తనిఖీ చేస్తానని వారికి సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ సమీక్ష అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు రాజమండ్రి నుంచి నేరుగా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. రాత్రికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో చంద్రబాబు డిన్నర్ మీటింగ్ జరగనుంది. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను అమిత్ షా దృష్టికి సీఎం తీసుకెళ్లనున్నారని తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని వేగవంతం చేయడంతోపాటు.. ఈ ప్రాజెక్ట్ నిర్మించడం వల్ల తమకు భవిష్యత్తులో ఇబ్బందులు కలుగుతాయంటూ పలు రాష్ట్రాలు ఇప్పటికే న్యాయ స్థానాలను ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం నిర్దేశిరచుకున్న లక్ష్యం కంటే ముందే పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కేంద్రాన్ని చంద్రబాబు కోరే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి అమిత్ షాతో ఈ భేటీ ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు.. విజయవాడకు బయలుదేరనున్నారు.

## చైనా, రష్యాల, క్యూబాలతో
# దోస్తీ కట్ చేసుకో

(మొదటి పేజీ తరువాయి)

ఆ దేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను బందీలుగా అమెరికాకు తరలించి ట్రంప్ తన పంతం నెరవేర్చుకున్నారు. అంతటితో ఆగని ట్రంప్.. దక్షిణ అమెరికా దేశాన్ని మొత్తం తానే నియంత్రిస్తున్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ ప్రభుత్వానికి ట్రంప్ కీలక హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. వెనెజువెలా కొత్త నాయకత్వం చైనా, రష్యా, ఇరాన్, క్యూబాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలని హెచ్చరించినట్లు సమాచారం. అంతేకాదు, చమురు ఉత్పత్తిలో అమెరికాతో మాత్రమే భాగస్వామ్యం చేయాలని, ముఖ్యంగా హెవీ క్రూడ్ ఆయిల్ విక్రయాల్లో అమెరికాకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. వెనెజువెలా చమురు ఉత్పత్తిని పెంచుకోవాలంటే తాను పెట్టిన ఈ షరతులు పాటించాలని ట్రంప్ టీమ్ స్పష్టం చేసినట్లు ఏబీసీ న్యూస్ నివేదిక వెల్లడించింది. 'మొదట ఆ దేశం (వెనెజువెలా) చైనా, రష్యా, ఇరాన్, క్యూబాతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలి. రెండోది.. వెనెజువెలా చమురు ఉత్పత్తిలో అమెరికాతో ప్రత్యేక భాగస్వామిగా ఉండేందుకు, భారీ ముడి చమురు విక్రయాల్లో అమెరికాకు అనుకూలంగా ఉండేందుకు అంగీకరించాలి' అని ట్రంప్ టీమ్ షరతులు పెట్టినట్లు సదరు నివేదిక పేర్కొంది.

# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు?



ఉన్నతాధిరులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ꠹ూష్ట్ర వ్యాప్తంగా గతేడాది డిసెంబర్‌లో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల సంఘం విజయవంతంగా నిర్వహించింది. తాజాగా.. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టింది. అందుకోసం జిల్లా, మున్సిపల్ ఉన్నతాధికారులతో ఎస్ఈసీ కీలక సమావేశం నిర్వహించింది. ఈ మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరిలో జరుగుతాయని ఒక చర్చ సైతం సాగుతోంది. ఈ క్రమంలో తాజా ఆదేశాల మేరకు జనవరి 12లోగా ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఈ సందర్భంగా ఆయా అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. అలాగే జనవరి 13న టీ పోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేసింది. ఇక.. జనవరి 16న పోలింగ్ స్టేషన్ల వారీగా.. ఫొటోలతో కూడిన తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని సూచించింది. బ్యాలెట్ బాక్సులు, అవసరమైన సామగ్రి సిద్ధం చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఎస్ఈసీ ఆదేశించింది. ఇక 2019 నాటి ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని స్పష్టం చేసింది. పోలింగ్ స్టేషన్లలో బీఎల్‌వోల ద్వారా ఓటర్ల వివరాలను పరిశీలన చేయాలని సూచించింది. ఆన్‌లైన్‌లో కూడా ఓటరు నమోదు, మార్పులకు అవకాశమిచ్చిందని వివరించింది. ఎఫ్ఎస్‌టీ, ఎస్-ఎస్‌టీ బృందాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేయాలని జారీచేసిన ఆదేశాల్లో ఎస్ఈసీ స్పష్టం చేసింది. జనవరి 12 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ, 13 వరకు అభ్యంతరాల పరిశీలన ప్రారంభం, 16న ఓటరు జాబితా విడుదల చేయాలని ఆదేశం ఇచ్చారు. సమావేశంలో భాగంగా కలెక్టర్లకు ముఖ్యంగా ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాల ప్రచురణపై డెడ్‌లైన్లు నిర్దేశించారు. జనవరి 12వ తేదీ నాటికి తుది ఓటర్ల జాబితాను తప్పనిసరిగా ప్రచురించాలని ఈసీ ఆదేశించింది. 13వ తేదీ నాటికి పోలింగ్ స్టేషన్ల వివరాలతో కూడిన ముసాయిదా జాబితాను విడుదల చేసి, వెంటనే టీ పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఇక, జనవరి 16వ తేదీ లోపు పోలింగ్ స్టేషన్ల పూర్తి వివరాలతో పాటు ఫోటోలతో కూడిన తుది జాబితా, తుది ఓటర్ల జాబితాను వార్డు పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ చర్య ద్వారా ఓటర్లకు తమ పోలింగ్ కేంద్రం, వివరాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులపై కూడా ఈసీ కలెక్టర్లకు దిశానిర్దేశర చేసింది. పోలింగ్‌కు అవసరమైన బ్యాలెట్ బాక్స్‌లు, ఎన్నికల సిబ్బంది నియామకం, రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్/సర్వైలెన్స్ స్క్వాడ్స్ను నియమించి, ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలని కమిషన్ సూచించింది. మరోవైపు, ఎన్నికల ఏర్పాట్లు పారదర్శకంగా, సమయపాలనతో జరిగితేనే ప్రజాస్వామ్య పక్రియ బలోపేతమవుతుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. కలెక్టర్లు ఈ డెడ్‌లైన్లను కచ్చితంగా పాటిస్తూ,

# బీసీ సబ్ ప్లాన్‌ను తక్షణమే అమలు చేయాలి...

## రంగారెడ్డి జిల్లా టీఆర్ పీ వినతి పత్రం...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** బీసీ సబ్ ప్లాన్‌ను తక్షణమే అమలు చేయాలి అనే డిమాండ్‌తో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీ ఆర్ పీ )రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి జిల్లాలో సంబంధిత అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు చట్టబద్ధంగా రావాల్సిన సంక్షమ నిధులు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని పేర్కొంటూ, బీసీ సబ్ ప్లాన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీ ఆర్ పీ రంగారెడ్డి జిల్లా నాయకులు ఎమ్మార్వో, ఆర్డీవో మరియు కలెక్టర్ కార్యాలయానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... బీసీల హక్కుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీసీలకు న్యాయం జరిగే వరకు టీ ఆర్ పీ పార్టీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు ఎంఎల్‌సీ తీన్మార్ మల్లన్న, ఉమ్మడి రంగారెడ్డి జిల్ల ఇంచార్జి మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరి శంకర్ గౌడ్ ఆదేశాల మేరకు, పార్టీ సెంట్రల్ కమిటీ పిలుపు ప్రకారం నిర్వహించబడిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు శంకరుల సురేష్ ముదిరాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మ, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్ల వాసుకి, లలితా రాణి, వనం పద్మ, యాదమ్మ, పొనుగోటి సందీప్, తదితరులు పాల్గొన్నారు .



## క్రీడలకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పెద్ద పీట: అనిల్ కుమార్ యాదవ్.....

**గచ్చిబౌలి ప్రభాత సూర్య :** జాతీయ 26 వ స్కయ్ ఎస్ క్యూ ఏ వై ఛాంపియన్స్ గచ్చిబౌలి లోని బాలయోగి క్రీడా స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభం అయినవి. తెలంగాణ ఎస్ క్యూ ఏ వై అసోసియేషన్ వారు ఏజీఎస్ ఆఫ్ స్కయ్ ఎస్ క్యూ ఏ వై ఫెడ్రేషన్ ఆఫ్ ఇండియా తో కలిసి ఏర్పాటు చేసిన క్రీడా పోటీల్లో బాల బాలికలు వివిధ రాష్ట్రాల నుంచి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ విచ్చిసి విజేతలకు బహుమతులు అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీఠ వేసి అవసరమైన ప్రతి అంశంలో కూడా అండగా ఉంటూ ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమలో టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తిక్, యువజన నాయకులు మహేందర్, మహేష్, వినోద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగవల్లులు మహిళల్లో దాగిఉన్న సృజనాత్మకత ను వెలికి తీస్తాయి: గణేష్ ముదిరాజ్...



**మియాపూర్ ప్రభాత సూర్య :** రంగవల్లులు మహిళల్లో దాగిఉన్న సృజనాత్మకత ను వెలికి తీస్తాయనీ మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలనీ, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ముక్త డివిజన్ లోని లక్ష్మ వెంకట నగర్ లో గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహిళలకు రంగువల్లుల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయనీ,నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.. ఈ పోటీలలో ప్రథమ బహుమతి శిరీష, ద్వితీయ సత్యదేవి, తృతీయ బహుమతి ప్రసన్న లు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిపల్లి గ్రామంలో విజన్ NGO ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 07:** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో విజన్ చీ+ూ ఆర్గనైజర్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ పద్మ అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో నిరుపేదలైన ప్రజల కోసం హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందని పద్మ అశోక్ గౌడ్ తెలిపారు. ఈ హెల్త్ క్యాంపును గ్రామ ప్రజలందరూ ఉపయోగించుకుని ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న క్యాంపు వద్దకు వచ్చి పరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా ఇచ్చే మందులను తీసుకోవాల్సిందిగా సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని దిగ్విజయం చేయవలసిందిగా కోరారు. గ్రామ ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మంచినీరు గోరువెచ్చగా వేడి చేసుకుని తాగాలని గ్రామ సర్పంచ్ పద్మ అశోక్ గౌడ్ సూచించారు.అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తానని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పద్మ అశోక్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామ పంచాయతీ సెక్రటరీ రమేష్, వార్డ్ నెంబర్లు శ్రీరాములు, నరేష్ , నక్క ప్రభు తదితరులు పాల్గొన్నారు.




## వరంగల్ చౌరస్తాలో వివాహిత హల్‌చల్
### భర్తపై కత్తితో దాడికి యత్నం

**వరంగల్:** వరంగల్ చౌరస్తాలో ఓ వివాహిత కత్తి పట్టుకుని హల్‌చల్ చేసింది. భర్త వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని కత్తితో దాడికి యత్నించింది. భార్య నుండి తప్పించుకునేందుకు భర్త జ్యువలరీ షాపులోదాక్కున్నాడు. వెంటనే డయల్100 కి ఫోన్ చేశాడు. అక్కడికి చేరుకున్న పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి మహిళ చేతిలోని కత్తిని పోలీసులు లాక్కున్నారు. తనకు న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగింది వివాహిత జ్యోత్స్న. తన భర్త శ్రీకాంత్ అక్రమ సంబంధం పెట్టుకొని తనకు విడాకులు ఇస్తున్నాడని ఆరోపించింది. తనకు ఉండడానికి చోటు లేకుండా వేధింపులకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఆస్తిని, పిల్లలను తనకు కాకుండా చేస్తున్నాడని మండిపడింది.

## దౌల్తాబాద్ లో వీధి కుక్కల స్వైరవిహారం..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 07:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ పట్టణంలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి.చిన్న పిల్లలు రోడ్లపై తిరుగుతూ ఆడుకుంటుండగా వారిపై దాడి చేసి గాయపర్చుతున్నాయి.గత సంవత్సరకాలంగా పట్టణంలో చిన్నా పెద్ద అనే తేడా లేకుండా మనుషులపై దాడి చేసి గాయపర్చుతున్నాయి.బుధవారం హత్నూర మండలం దౌల్తాబాద్ పట్టణంలో వీధిలో ఆడుకుంటున్న అబూబకర్ రెండున్నర సంవత్సరాల బాలుడిపై మూకుమ్మడి దాడి చేసి చేశాయి.దీంతో బాలునికి తీవ్రగాయాలయ్యాయి.సమాచారం అందుకున్న తల్లితండ్రులు ఫరీద్ బాలున్ని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయిస్తున్నారు. కాగ కుక్కల దాడిలో అనేకమంది పిల్లలు,పెద్దలు,అమాయక ప్రజలు బలవుతున్నారు.కావున స్తానిక పంచాయతీ సిబ్బంది కానీ,ప్రభుత్వ అధికారులు గానీ స్పందించి వీధి కుక్కల బారినుండి కాపాడాలని పలువురు గ్రామస్తులు కోరారు.





## నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులను సత్కరించిన బిఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి గొల్లూరి అంజయ్య

**రాజాపేట, జనవరి 07(ప్రభాత సూర్య):** ఆలేరు నియోజికవర్గం, రాజాపేట మండలం, తన సొంత గ్రామమైన బొందుగుల లో నూతన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన గ్రామ సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య ని,ఉపసర్పంచ్ ఆబిద్ ని పార్టీలకు అతీతంగా ఎన్నికైన వార్డు సభ్యులకు నోరు తీపి చేస్తూ, అందరిని సన్మానించారు స్టాండింగ్ కౌన్సిల్ మాజీ సభ్యులు డజిహెచ్ఎంసి ఉప్పల్ నియోజికవర్గం జిహెచ్ఎంసి మీర్పేట్- హౌసింగ్ బోర్డు 4వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ,మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్,మండల జలసాధనా సమితి అధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్,మాజీ మార్కెట్ డైరెక్టర్ గుర్రం నరసింహులు, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మాజీ కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ నాగరాజు , గ్రామస్తులు సిద్దులు,విప్ప వెంకన్న, స్వామి,అశోక్, గ్రామ పంచాయతీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు..!

## కుమ్మర మఠాన్ని అభివృద్ధి చేయాలి - కుమ్మర సంఘం నాయకులు..





**ఆలేరు, జనవరి 07(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శాలివాహన కుమ్మర మఠం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ మండల అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడ లేనటువంటి కొలనుపాక గ్రామంలో 22 కులాలకు 22 మఠాలు ఉన్నాయి అందులో కుమ్మర మఠం ఒకటి ఈ మఠం శిథిలావస్థకు చేరింది. ప్రభుత్వం మఠాలను అభివృద్ధి చేసి నేటి తరానికి అందించాలని వారు పిలుపునిచ్చారు. కుమ్మర కుల బాంధవులందరికీ మీకు తోచిన సాయాన్ని అందించి మన మఠం అభివృద్ధికై కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్, మండల గౌరవ అధ్యక్షుడు గంగాధరి ఇస్తారి, కుమ్మర సంఘం ఆలేర్ మండల అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి జీవిలకపల్లి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు శనిగరం హరీష్, అసోసియేట్ అధ్యక్షుడు కొరుటూరి బాల్ రాజు, కొరటూరి బిక్షపతి, తెరల నరసింహులు, రాజకీయ విభాగం కొరటూరి సతీష్, యువత విభాగం తాడూరి భాస్కర్,గంగాధరి సత్తయ్య, ఆలేరు టౌన్ అధ్యక్షుడు కొరుటూరి ఉపేందర్, గ్రామ శాఖల అధ్యక్షులు తేరాల సిద్దులు, కొడెపాక నాగరాజు, కట్కూరి రవి, కోరుటూరి సిద్ధులు, గంగాధరి శ్రీనివాస్, నిడిగొండ ఆంజనేయులు, తాడూరి లక్ష్మయ్య, తేరాల ఇస్తారి, కొలనుపాక గ్రామ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ లో కాషాయం జెండా ఎగరడం ఖాయం..
### బిజెపి సీనియర్ నాయకులు గోపాల్ రావు..



**కూకట్ పల్లి, జనవరి 07 (ప్రభాత సూర్య) :** గ్రేటర్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గ్రేటర్ హైదరాబాద్ గడ్డపై బిజెపి జెండా ఎగరడం ఖాయమని బిజెపి సీనియర్ నాయకులు అల్లాపురం గోపాల్ రావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం విడుదల చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి పనులు,దేశ రక్షణకై చేపడుతున్న కార్యక్రమాలు రామాలయ నిర్మాణం,ఉగ్రవాదంపై ఉక్కు పాదం ఆపరేషన్ సింధూర్,మన తెలంగాణ రాష్ట్రం కు పసుపుబోర్డు తదితర అంశాలపై ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వంపై పూర్తిగా నమ్మకంతో ఉన్నారని గోపాల్ రావు పేర్కొన్నారు.రాష్ట్రంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామ్ చందర్ రావు నాయకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సీఎం.రవికుమార్ యాదవ్,రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అత్యధిక కార్పోరేటర్ స్థానాలు విజయం సాధిస్తామని అయన ధీమా వ్యక్తం చేశారు.ముఖ్యంగా వెంకటేశ్వర నగర్ డివిజన్,వివేకానంద నగర్ డివిజన్లో అత్యధిక మెజార్టీతో విజయం సాధించి బిజెపి అధిష్టానానికి బహుమతిగా ఇస్తామని గోపాల్ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కే.వేణు,కనకయ్య ,శ్రీనివాస్,డి.రేణుక భార్గవి,తదితరులు పాల్గొన్నారు.




## నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధిపై సమీక్షంచిన ఎమ్మెల్యే సునీత లక్ష్మరెడ్డి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 07:** నర్సాపూర్ మున్సిపాలిటీలో ఎమ్మెల్యే సునీత లక్ష్మ రెడ్డి మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని పారిశుధ్య సమస్యలు, త్రాగునీటి సరఫరా పరిస్థితి, అలాగే వివిధ అభివృద్ధి పనుల పురోగతిని సమగ్రంగా సమీక్షంచారు. ముఖ్యంగా ఆర్టీసీ కుంట డ్రెయిన్, కొమటికుంట, రాయరాల చెరువు అభివృద్ధి, ఎస్టీపీ నిర్మాణ పనులు, ప్రతి వార్డులో బోర్లు,మోటార్ల ఏర్పాటు,15 కోట్ల రోడ్ల అభివృద్ధి పనులు, వైకుంఠ రథం ఏర్పాటు, పిల్లల పార్క్ అభివృద్ధి, నర్సాపూర్ మినీ స్టేడియం నిర్మాణ పనులు, ప్రస్తుతం పురోగతిలో ఉన్న వాటర్ ట్యాంక్ పనులపై అధికారులతో చర్చించారు.పట్టణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మున్సిపల్ సిబ్బంది అన్ని వేళలా అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.అలాగే అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరమై..క్రీడల్లో రాణించాలి:ఎస్సై జగన్



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 07(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఎస్.ఎన్.పి.ఎల్ సీజన్-5 మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల నాగరాజు అలాగే సీజన్ 5 అధ్యక్షులు కొండ నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలకు స్థానిక ఎస్సై జగన్, సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి విచ్చేసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలపై ఆసక్తి చూపాలని, ఆటలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు చక్కని వేదికలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, క్రీడాకారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గ్రామసభ లో పారిశుద్ధ కార్మికుడు బెల్లం లక్ష్మనరసయ్య కి మౌనం పాటించి నివాళులర్పించిన సర్పంచ్ పాలకవర్గ సభ్యులు




**యాదగిరిగుట్ట, జనవరి 07(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలలో శ్రమదానం కార్యక్రమాలలో భాగంగా గ్రామసభ గ్రామ కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సభలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామంలో ఉన్న సమస్యల గురించి తెలుసుకొని పరిష్కారానికై ప్రణాళిక బద్ధంగా ముంధుళ్తామని గ్రామసభ ముగిసేముందు గ్రామంలో గత 15 సంవత్సరాల నుండి ప్రజాసేవ పారిశుద్ధ్య కార్యక్రమాలలో మంచి ఉత్తమ పారిశుద్ధ కార్మికుడిగా గ్రామ ప్రజల మన్నన పొందిన వ్యక్తి బెల్లం లక్ష్మనరసయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం గ్రామసభలో అతనికి రెండు నిమిషాలు గ్రామ ప్రజలందరూ మౌనం పాటించి అతని ఆత్మకు శాంతి కలగాలని గ్రామ సభ పక్షన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ పెద్దలు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కేరళలో అయ్యప్పల కారుకు ప్రమాదం

### ప్రమాదంలో హైదరాబాద్ వాసి దుర్మరణం

**హైదరాబాద్:** శబరిమల యాత్ర ముగించుకుని తిరిగి వస్తున్న భక్తుల వాహనం కేరళలో రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో హైదరాబాద్‌కు చెందిన ఉద్యోగి అశోక్ మృతి చెందారు, మరో ముగ్గురు కుటుంబ సభ్యులు గాయపడ్డారు. ప్రమాదం బుధవారం ఉదయం 5:30 గంటలకు మువత్తుపుళ్ పెరుంబవూర్ రోడ్డులోని త్రిక్కలత్తూర్, కవుంపాడు వద్ద జరిగింది. భక్తులు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు, ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీని ఢీకొట్టింది. ప్రమాదంలో గాయపడ్డవారిలో కొడుకు, అల్లుడు తీవ్రంగా గాయపడ్డారు. అల్లుడు ఆరోగ్యం అత్యంత విషమంగా ఉంది. గాయపడినవారిని స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.






# ఎన్ హెచ్ -65పై రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం

### డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ ఆధ్వర్యంలో వాహనదారులకు విస్తృత ప్రచారం.

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 07:** జాతీయ రహదారి మాసోత్సవంలో భాగంగా డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిఉ65 పై ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనదారుల కోసం రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన నియమాలు, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిన ఆవశ్యకత గురించి వాహనదారులకు వివరించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాహనదారులకు అభినందనగా ఫ్లయర్లు, స్టిక్కర్లు పంపిణీ చేశారు. అలాగే రాత్రి వేళల్లో వాహనాలు స్పష్టంగా కనిపించేలా మూడు చక్రాల ఆటోలు, ట్రక్కుల వెనుక భాగాలకు రెట్రో-రిఫ్లెక్టివ్ టేప్‌ను అమర్చారు. ఇది ప్రమాదాలను నివారించ డంలో కీలక పాత్ర పోషిస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారి మహేష్ కుమార్ పాల్గొని, రోడ్డు భద్రతపై విలువైన సూచనలు అందించారు.డీటీపీఎల్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం రహదారులను మరింత సురక్షతంగా మార్చే దిశగా తీసుకున్న కీలక ముందడుగుగా నిలిచింది.రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని డీటీపీఎల్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో డీటీపీఎల్ మేనేజర్లు విజయేందర్ రెడ్డి, నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్

### వార్డువారీ ఓటర్ల తుది జాబితా ప్రచురణకు సూచనలు.

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీకుమిది




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 07:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ముందస్తు సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీకుమిది బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షంచారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, తెలంగాణ మున్సిపాలిటీ చట్టంఉ2019లోని సవరించిన సెక్షన్ 195ఉఎ ప్రకారం వార్డువారీ ఓటర్ల తుది జాబితాను ఈ నెల 12 న తప్పనిసరిగా ప్రచురించాలని సూచించారు. ఈ నెల 13వ తేదీన పోలింగ్ స్టేషన్ల వివరాల ముసాయిదా జాబితాను ప్రచురించి, వాటిని 'టిఉపోల్లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఈ నెల 16న పోలింగ్ స్టేషన్ల వివరాలతో పాటు ఫోటోతో కూడిన ఓటర్ల తుది జాబితాను ఆయా వార్డులలోని పోలింగ్ స్టేషన్ల వద్ద స్పష్టంగా ప్రచురించాలని తెలిపారు.పోలింగ్ నిర్వహణలో భాగంగా అవసరమైన రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, జోనల్ అధికారు



లు, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ బృందాల నియామకాన్ని వెంటనే పూర్తి చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అన్ని ఏర్పాట్లను ముందస్తుగా చేపట్టాలని కమిషనర్ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పలు అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకురాగా, ఆయా విషయాలపై కమిషనర్ తగిన సూచనలు, మార్గదర్శకాలను అందించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి అదనపు కలెక్టర్ పాండు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగపు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

### నవీన్ రావు తండ్రికి సిట్ నోటీసులు

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండల్ రావుకు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అంతేకాదు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొడుకు సందీప్ రావుకు కూడా నోటీసులు ఇచ్చారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు జూబ్లీహిల్స్ పీఎస్‌కి రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్సీ నవీన్ రావును సిట్ అధికారులు విచారించారు. దాదాపు 9 గంటల పాటు విచారణ సాగింది. ఉదయం 11 గంటలకు మొదలైన విచారణ రాత్రి 8 గంటల వరకు సాగింది. బీఆర్ఎస్ పెద్దలతో ఉన్న ఆర్థిక సంబంధాల గురించి నవీన్ రావును అధికారులు విచారించినట్లు సమాచారం. విచారణ అనంతరం నవీన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. గతంలో విచారణకు హాజరయ్యానని, అప్పట్లో మూడు గంటల పాటు అధికారులు తనను విచారించారని చెప్పారు.

# రేషన్ సబ్ సెంటర్ ప్రారంభం చేసిన- తహసీల్దార్ జ్యోతి

### రేషన్ సబ్ సెంటర్ కృషి చేసిన దాసరి తిరుమలేష్ ప్రత్యేక కృతజ్ఞతలు

మోత్కూర్, జనవరి 07(ప్రభాత సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6 వార్డ్ రాజన్నగూడెం ప్రజలు ప్రతి నెల రేషన్ సరుకులు తీసుకోవడం కోసం మోత్కూర్ పటనానికి రావడానికి మూడు కిలోమీటర్లు దూరం ఉండడంతో తీవ్ర ఇబ్బదులు పడేవారు బస్సులు కూడా ఆపేవారు కాదు అట్టి సమస్యను గ్రహించిన జిల్లా ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ జిల్లా కలెక్టర్ హనుమంతరావు దృష్టికి తీసుకపోగా రేషన్ సబ్ సెంటర్ మంజూరు చెయ్యడంతో నేడు తహసీల్దార్ జ్యోతి, విజిలెన్స్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ గ్రామస్తులతో కలసి కొబ్బరికాయలు కొట్టి రిబ్బన కట్టింగ్ చేసి ప్రారంభించిన అనంతరం గ్రామస్తులు



జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియచేసి తహసీల్దార్ ని సన్మానించి, రేషన్ సబ్ సెంటర్ షాప్ మంజూరు చేయించడం కోసం కృషి చేసిన దాసరి తిరుమలేష్ కి కృతజ్ఞతలు తెలియచేసి శాలువాలతో సత్కారించిన 6 వార్డ్ మాజీ కౌన్సిలర్ వనం స్వామి, రేషన్ డీలర్ పద్మ, పేరాల గురునాథ్ రెడ్డి, భాషబోయిన బిక్షం, మందడి నరేందర్ రెడ్డి, చల్ల



యాదయ్య, సురేందర్ రెడ్డి, కొండకింది పురుషోత్తం రెడ్డి, కొంగరి ఐలయ్య, కొంగరి మల్లయ్య, కవిత, చలకాని పిచ్చమ్మ, బండారు సత్తమ్మ, జ స్వరూప, సుదగాని యాదమ్మ, వెంకటమ్మ గౌరమ్మ, అనసూయ, కమలమ్మ,చంద్రమ్మ, విజయమ్మ మహిళలు గ్రామస్తులు తదితరులు.





# వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన శ్రీపతి కుటుంబం

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

**శ్రీరాంపూర్, జనవరి 07 (క్రైమ్ మిర్రర్) :** శ్రీరాంపూర్‌కు చెందిన శ్రీపతి కల్పనఉరాములు దంపతుల ఏకైక కుమార్తె, హైదరాబాద్‌లో విద్యనభ్యసిస్తున్న శ్రీపతి కీర్తి పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి శ్రీరాంపూర్‌లోని స్థానిక సాయి దృష్టి అందుల పాఠశాల, వృద్ధాశ్రమంలో బుధవారం ఉల్లాసభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం వృద్ధాశ్రమం లోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, అనంతరం భోజన ఏర్పాట్లు చేశారు. పుట్టినరోజు శుభకార్యాలను ఆర్భాటంగా జరుపుకునే ఈ రోజుల్లో, వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. ఆశ్రమంలోని వృద్ధులు శ్రీపతి కీర్తికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె ఆరోగ్యంగా నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శ్రీపతి కల్పన,రాములు దంపతులు మాట్లాడుతూ, తమ కుమార్తె పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఒకరోజు భోజనం అందించడం తమకు ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలతో కలిసి ఇలాంటి ఆశ్రమాల్లో పుట్టినరోజులు జరుపుకోవాలని సూచించారు. అలా చేసినప్పుడే రేపటి తరం పిల్లల్లో దేశభక్తితో కూడిన మానవత్వం అలవడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా "మానవ సేవయే మాధవ సేవ" అన్న సూక్తి గుర్తుకొస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో తమకు తోచిన విధంగా నిరాదరణకు గురైన వృద్ధులను ఆదుకోవాలని, వృద్ధాశ్రమాలకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జీవీకే ఈ.ఎమ్.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ -108 సేవలు అమోఘం



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 07 :** జీవీకే ఈ.ఎమ్.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఉమ్మడి మెదక్ జిల్లాలో108 సేవలు ప్రభుత్వ సహకారం తో పనిచేస్తున్నాయని జిల్లాలో ప్రోగ్రాం మేనేజర్ సంపత్ కుమార్ తెలిపారు. మెదక్ జిల్లాలో 20, సిద్దిపేట జిల్లాలో 26, సంగారెడ్డి జిల్లాలో 28 అంబులెన్సు లు ఉన్నాయని, మొతంగా ఉమ్మడి జిల్లాల్లో 74 - 108 అంబులెన్సు లు నిరంతరమ్ ప్రజలకుసేవాలాంది స్తున్నాయని తెలిపారు. మొతంగా ఉమ్మడి జిల్లాల్లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ 170 మరియు అంబులెన్సు పైలట్స్ 170 మంది ఉన్నారని తెలిపారు. సిబ్బందికి ప్రతి ఆరు నెలలకి ఒకసారి వైద్య సేవలపట్ల, రోడ్డు భద్రత అవగాహనా సదస్సు 6 రోజులు శిక్షణ తరగతులను నిర్వహించి అంబులెన్సు సిబ్బంది యొక్క నైపుణ్యత ను మెరుగుపరిచేలా చర్యలను తీసుకుంటామని తెలిపారు. జీవీకే ఈఎంఆర్ఐ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహనా సదస్సు,ట్రైనర్ అరుణ విచ్చేసి సిబ్బందికి శిక్షణన తరగతులను నిరావహించారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లాలో ప్రోగ్రామ్ మనజేర్ సంపత్ మాట్లాడుతూ ముఖ్యంగా మాతా శిశు మరణాలు తగ్గించేందుకు కృషి చేయాలి, రోడ్డు భద్రత అవగాహనా సదస్సు 108 వాహనాల ద్వారా వైద్య సేవలు అందించే క్రమంలో ఆసుపత్రులకు తరలించే సందర్భాల్లో గర్భిణులు ప్రసవించే అవకాశం ఉందని అలాంటి సమయంలో మాతా శిశు మరణాలు జరగకుండా 108 వాహనాల టెక్నీషియన్లు అప్రమత్తంగా ఉండాలని శిక్షకులు అన్నారు. 108 సిబ్బందికి అధునాతన అత్యవసర వైద్య సహాయ పద్ధతులపై శిక్షణ, గర్భిణీలకు, క్షతగాత్రులకు వారి ఇంటి నుండి ఆసుపత్రికి తరలించే క్రమంలో ఎలా వ్యవహరించాలి అన్న వైద్య పద్ధతులపై శిక్షణ, సిబ్బంది అప్రమత్తత, మెలకువలు మాతా శిశు మరణాల రేటును తగ్గిస్తాయి అన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ అధునాతన పద్ధతిలో శిక్షణ పొందాల్సి ఉందన్నారు. మాతా శిశు మరణాల రేటు తగ్గించటమే లక్ష్యంగా సిబ్బంది పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మేనేజర్ లు కే. రవి కుమార్, హరి రామ కృష్ణా, హుస్సేన్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# నల్గొండ కలెక్టర్‌గా పదోన్నతిపై వెళ్లిన బి.చంద్రశేఖర్‌కు ఘనంగా ఆత్మీయ సత్కారం

## బదిలీపై వెళ్తున్న అధికారులకు జిల్లా యంత్రాంగం వీడ్కోలు సన్మానం






**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 07:** సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌గా సమర్థవంతమైన సేవలందించి ప్రజల మన్ననలు పొందిన బి.చంద్రశేఖర్ నల్గొండ జిల్లా కలెక్టర్‌గా పదోన్నతిపై బదిలీ కావడంతో జిల్లా యంత్రాంగం ఆయనకు బుధవారం కలెక్టరేట్లోని ఆడిటోరియంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బదిలీపై వెళు న్న జిల్లా యువజన క్రీడల అధికారి (డీవైఎస్ఓ) ఖాసీం బేగ్, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీధర్ రావులను కూడా ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. జిల్లా అభివృద్ధిలో వీరందరూ కీలక పాత్ర పోషించారని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, చంద్రశేఖర్ గత రెండున్నర సంవత్సరాలుగా జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి విశేష సేవలందించారని ప్రశంసించారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా,శాంతియుత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడంలో ఆయన పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం సాధిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి కృషి చేశారని అన్నారు. అలాగే డీవైఎస్ఓ ఖాసీం బేగ్, అటవీ శాఖ అధికారి శ్రీధర్ రావు అందించిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని బదిలీపై వెళ్తున్న అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం పలువురు అధికారులు మాట్లాడుతూ.. బి.చంద్రశేఖర్ తన పరిపాలనా జీవితంలో క్రమశిక్షణ, సమన్వయం, ప్రజాప్రయోజనాల పట్ల నిబద్ధతకు ప్రతీకగా నిలిచారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ నిర్ణయాలు తీసుకోవడం ఆయన ప్రత్యేకతగా గుర్తింపు పొందదారని అన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ జిల్లాతో తనకు ఎంతో అనుబంధం ఏర్పడిందని, ఎన్నో మధుర జ్ఞాపకాలు జిల్లాతో ముడిపడి ఉన్నాయని తెలిపారు. అన్ని శాఖల అధికారుల సహకారంతో జిల్లా ప్రజలకు సేవలందించగలిగానని, అధికారులతో కలిసి పనిచేస్తూ ఎంతో నేర్చుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలోఅడిషనల్ కలెక్టర్లు పాండు, మాధురి, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు,వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.







# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఆవుల రాజిరెడ్డి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 07:** నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గానికి చెందిన 174 మంది లబ్ధిదారులకు రూపాయలు 70,13,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి నేడు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వేగంగా సహాయం అందజేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుతం సీఎంఆర్ఎఫ్ నిధులను భారీగా పెంచి, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి వైద్య సహాయం అందించడం హర్షణీయమని అన్నారు. పేదవాడి ఆరోగ్యం దెబ్బతినకుండా ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని, ప్రజా ప్రభుత్వ సంక్షేమ విధానాలు ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చేలా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం. ఏ. హకీమ్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె కృష్ణ మాజీ అధ్యక్షుడు కిష్టయ్య. మండలం లోని పలు గ్రామాల సర్పంచ్ లు మాజీ సర్పంచ్ లు పాల్గొన్నారు.

# వికారాబాద్ లో 25 నుంచి 31 వరకు అతి రుద్ర మహా యజ్ఞం సప్తాహ మహోత్సవం

**వికారాబాద్:** విశ్వకళ్యాణమే లక్ష్యంగా గత 15 సంవత్సరాలుగా ఆధ్యాత్మిక సేవా మండలి ఆధ్వర్యంలో ప్రతి ఏటా పవిత్ర కార్తీక మాసంలో రుద్రాభిషేక మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది పార్వతీ పరమేశ్వరుల ప్రీత్యర్థం, సనాతన వైదిక ధర్మ వైభవాన్ని చాటే విధంగా స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం సందర్భంగా తేది 25 ఆదివారం నుంచి 31 శనివారం వరకు అతి రుద్ర మహా యజ్ఞం సప్తాహ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మహోత్సవంలో మహాగణపతి హోమం, శతచండీ యాగం, రాజశ్యామల హోమం, మహాసుదర్శన చతుర్వేద స్వాహాకార సహిత అతిరుద్ర స్వాహాకార యాగం, సంకల్పిత హవనాలు నిర్వహించనున్నారు. అలాగే మహామంగళహారతి, వేదసేవఉఆశీర్వచనాలు, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైదీక బ్రహ్మశ్రీ శ్రీరామశర్మ (స్మార్తాగ్నిఉతపది) పాల్గొననున్నారు. అలాగే ఈ విశేష ఆధ్యాత్మిక కార్యక్రమంలో పీఠాధిపతులు శ్రీమన్ని రంజన ప్రణవస్వరూప డా. చెన్నబసవ ప్రభు మహాస్వాములు (ఆలంపల్లి ఉ దుధని కంపిన మఠం), వైరాగ్యశిఖామణి అవధూత గిరి మహారాజ్, శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం, బర్దీపూర్ పీఠాధిపతులు, మహామండలేశ్వర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, ఆదిత్య పరాశ్రీ స్వామివారు (అంబాత్రయ క్షేత్రం), పూజ్యశ్రీ భిక్షమయ్య గురూజీ ఉ శ్రీ సత్యసాయి ధ్యాన మండలి, విజయవాడ పాల్గొని భక్తులను ఆశీర్వదించనున్నారు.

ఈ కార్యక్రమ నిర్వహణలో భోగేష్ పంతులు, జ్యోషి సుభాష్ చంద్రకాంత్ శర్మ, మ్యాడం వెంకటేశం, కౌకుంట్ల రామకృష్ణ, తాండూరి రాజు, చిగుళ్ళపల్లి రమేష్ ముఖ్య నిర్వాహకులుగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అతి రుద్ర మహా యజ్ఞ ఫలితాన్ని పొందాలని నిర్వాహకులు కోరారు.

# ఆలయ చోరీ కేసులో దర్యాప్తు ముమ్మరం

**హైదరాబాద్:** సర్దార్ పటేల్ నగర్ లోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన దొంగతనం కేసులో దర్యాప్తు ప్రారంభించామని కూకట్ పల్లి ఏసిపి రవికిరణ్ రెడ్డి వెల్లడించారు. కేపి.హెచ్.బి సీఐ రాజశేఖర్ రెడ్డి, డి ఐ రవితో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇద్దరు వ్యక్తులు యాక్టివ్ ద్వారా వచ్చి గుడి లోనికి ప్రవేశించి మూలవిరాట్ కు సంబంధించిన వెండి బంగారు ఆభరణాలు దొంగలించారని వెల్లడించారు. ఇప్పటికే ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలిస్తున్నామని అన్నారు. అలాగే నిర్వాహకుల ప్రకారం సుమారు 40 లక్షల రూపాయల విలువచేసే వస్తువులు దొంగతనం జరిగినట్లు ఫిర్యాదు చేశారని వాటిపైన దర్యాప్తు కొనసాగించామన్నారు.

# వృద్దురాలిపై దాడి

## పది తులాల బంగారం దోపిడి

**హైదరాబాద్:** సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్మాన్ఘాట్ లో ఒంటరిగా నివసిస్తున్న సుగుణ అనే 68 ఏళ్ల వృద్ధురాలిపై స్ప్రే తో దాడి చేసి సుమారు 10 తులాల బంగారం ఎత్తుల్లిన ఘటన సంఘటనర్ పోలీస్ స్టేషన్లో జరిగింది. వృద్ధురాలికి పరిచయస్తు రాలైన సుమిత్ర అనే మహిళ మరో ఇద్దరితో కలిసి ఒంటరిగా ఉన్న వృద్ధురాలు ఇంటికి వెళ్లి ముఖంపై స్ప్రే తో దాడి చేసి అపస్మారక స్థితిలోకి చేరిన తర్వాత తన ఒంటిపై ఉన్న పది తులాల బంగారంతో ఉదాయించారు .వృద్ధురాలు ఫిర్యాదు మేరకు సుమిత్ర ను అదుపులోకి తీసుకున్న సరూర్నగర్ పోలీసులుచ ఇద్దరి కోసం గాలింపు చేపట్టారు...

# సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్



ఈ ఫెస్టివల్‌లో 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అదేవిధంగా మన దేశంలోని 15 రాష్ట్రాల కైట్ ఫ్లయర్స్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఉత్సవంలో వివిధ రాష్ట్రాలకు చెందిన స్వీట్ స్టాల్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ షో కోసం ఏవియేషన్ అనుమతి ఇప్పటికే తీసుకున్నామన్నారు. ఈ బెలూన్ షో బుకింగ్ కోసం ఆన్‌లైన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో పగలు గోల్ఫ్ కోర్స్, పరేడ్ గ్రౌండ్‌లో నైట్ డ్రోన్ షోలు కూడా ఉంటాయన్నారు. చెరువుల పరిరక్షణ లక్ష్యంగా నగరంలోని అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్ కార్యక్రమం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. పర్యాటకం అంటే కేవలం వినోదం కాదు, ఇది రాష్ట్ర ఆర్థిక రంగానికి చుక్కాని. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిస్తూ రెవెన్యూను, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తుంది. పర్యాటకం ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధ రంగాలను ప్రభావితం చేస్తుంది. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు అవకాశమిస్తుంది. ప్రపంచాన్ని కొత్తగా చూడటం ఎలాగో నేర్పుతుంది. హోటళ్లు, రవాణా, రిటైల్ షాపులు దీనివల్ల భారీగా లబ్ధి పొందుతాయి. అంతేకాదు.'క్రాస్ కల్చరల్ ఇంటరాక్షన్'- అంటే వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, నేపథ్యాలు ఉన్నవారి మధ్య బంధం బలపడేలా చేస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. పర్యాటకుల కోసం ఏర్పాటు చేసే రహదారులు, ఎయిర్‌పోర్టులు, తాగునీరు, పారిశుద్ధ్య సేవల అభివృద్ధి స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. నూతన పర్యాటక విధానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్త సమతుల్య అభివృద్ధి కోసం 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను గుర్తించాం అని జూపల్లి అన్నారు. టూరిజం కాంక్లేవ్, గ్లోబల్ సమ్మిట్ ద్వారా 22,324 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా సుమారు 90,000 ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం అన్నారు. బతుకమ్మ ఉత్సవాల్లో 19.44 మీటర్ల అతిపెద్ద బతుకమ్మ, 1,354 మంది మహిళలతో నృత్యం ద్వారా రెండు గిన్నిస్ రికార్డులు సాధించి తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశామన్నారు. మిస్ వరల్డ్ వేడుకలు, గ్లోబల్ సమ్మిట్‌ల నిర్వహణతో తెలంగాణ పెట్టుబడులకే కాదు, వ్యాపారానికి, పర్యటనకు అత్యంత 'సురక్షితమైన రాష్ట్రం' అని నిరూపించాం అన్నారు. మన పండుగలు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఈ సంక్రాంతికి 'అతిథి దేవోభవ' అనే ఆత్మీయ సంస్కారంతో ఆతిథ్య రంగం సిద్ధంగా ఉందన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఈ ఉత్సవంలో ఇండోనేషియా, ఆస్ట్రేలియా, కెనడా, శ్రీలంక, కంబోడియా, థాయిలాండ్, కొరియా, జపాన్, పోర్చుగల్, వియత్నాం, మలేషియా, ఇటలీ, స్విట్జర్లాండ్, అల్జీరియా, సింగపూర్, రష్యా, ఉక్రెయిన్ / ఫ్రాన్స్ వంటి 19 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అలాగే భారతదేశంలోని 15 రాష్ట్రాల నుండి 55 మంది జాతీయ కైట్ ఫ్లయర్స్ పాల్గొంటారు. రాత్రి వేళ ఆకాశంలో వెలుగులు విరజిమ్మే 'నైట్ ఫ్లయింగ్'కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణ కానుందని అన్నారు. తెలంగాణ స్థానిక సంస్కృతిని ప్రోత్సహించేలా రాష్ట్ర సాంప్రదాయ కళా రూపాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. వేదిక వద్ద సుమారు 100 చేనేత, హస్తకళల స్టాల్స్, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల రుచులతో కూడిన 60 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కల్చర్ లాంగ్వేజ్ ఇండియన్ కనెక్షన్స్ సహకారంతో జరిగే ఈ ఉత్సవంలో ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి వచ్చి హైదరాబాద్ లో స్థిరపడిన వారు తమ ఇళ్లలో తయారు చేసిన 1,200 కంటే ఎక్కువ రకాల మిఠాయిలనుప్రదర్శిస్తారని అన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జనవరి 16 నుండి 18 వరకు నిర్వహించ బడుతుందన్నారు. ఐరోపా దేశాలకు నుంచి వచ్చే ప్రతినిధులతో అంతర్జాతీయ స్థాయి 15 బెలూన్లతో ప్రదర్శన. ఉదయం పూట హైదరాబాద్ శివార్లలో, సాయంత్రం వేళ పరేడ్ గ్రౌండ్స్‌లో 'నైట్ గ్లో బెలూన్స్' ప్రదర్శన ఉంటుందన్నారు.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### 'బాకీ కార్డుల'ను ఆవిష్కరించిన శ్రీనివాసగౌడ్

మహబూబ్‌నగర్,జనవరి7(ఆర్‌ఎన్ఎ): మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ 'బాకీ కార్డుల'ను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా విఫలమైనదని ఆరోపించారు. మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం, విద్యార్థులకు స్కూటీలు, రైతులకు రైతు భరోసా సహాయం మరియు రుణమాఫీ చేయకుండా ప్రజలకు బాకీ పడిందన్నారు. ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ నాయకులను ఎక్కడిక్కడ నిలదీయాలన్నారు. ఈ బాకీలు ఎప్పుడూ చెల్లిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఢిల్లీలో కాలుష్యానికి తోడు చలి తీవ్రత

న్యూఢిల్లీ,జనవరి7(ఆర్‌ఎన్ఎ): ఢిల్లీలో గాలి నాణ్యతలు పడిపోయాయి. చలి తీవ్రత కూడా పెరిగింది. బుధవారం ఉదయం, మధ్యాహ్నం దట్టమైన పొగమంచు కురవడంతో భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్‌ని జారీ చేసింది. బుధవారం ఉదయం ఢిల్లీలో ఎక్యూఐ 336 స్థాయి వద్ద నమోదైంది. దీంతో వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) వెరీ పూర్ కేటగిరీలో వర్గీకరించింది. నెహ్రూ నగర్‌లో ఎక్యూఐ 360 స్థాయిలు నమోదయ్యాయి. 21 పర్యవేక్షణా కేంద్రాల్లో ఎక్యూఐ స్థాయిలు వెరీ పూర్, 14 కేంద్రాల్లో పూర్ కేటగిరీలో ఎక్యూఐ స్థాయిలు నమోదయ్యాయని సిపిసిబి పేర్కొంది.

## కెపిహెచ్‌బి వెంకటేశ్వరాలయంలో భారీ చోరీ

### బంగారు, వెండి ఆభరణాలు దోచుకున్న దొంగలు

హైదరాబాద్,జనవరి7(ఆర్‌ఎన్ఎ): కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధి సర్దార్ పటేల్ నగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ చోరీ జరిగింది. మంగళవారం అర్ధరాత్రి ఆలయంలోకి చొరబడిన దొంగలు 15 తులాల వెండి, 3 తులాల బంగారు ఆభరణాలు.. వెండి, పంచలోహ విగ్రహాలను ఎత్తుకెళ్లారు. బుధవారం తెల్లవారుజామున రోజువారీ పూజల కోసం ఆలయాన్ని తెరిచిన పూజారులు చోరీ జరిగినట్లు గుర్తించారు. వెంటనే కేపీహెచ్‌బీ పోలీసులకు సమాచారం అందించారు. నిందితులు ఆలయంలోకి ప్రవేశించి చోరీ చేసిన దృశ్యాలు సీసీకెమెరాల్లో రికార్డయ్యాయి. ఫుటేజీని పరిశీలించిన పోలీసులు.. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## 50 కోట్ల జిఎస్టీ పన్ను ఎగవేత

### ఆరెంజ్ డైరెక్టర్ సునీల్ కుమార్ అరెస్ట్

### ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ఎంపి చేతన్ కూడా అరెస్ట్

హైదరాబాద్,జనవరి7(ఆర్‌ఎన్ఎ):జీఎస్టీ పన్ను ఎగవేత కేసులపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ హైదరాబాద్ జోనల్ యూనిట్ దాడులను మరింత ముమ్మరం చేసింది. డేటా అనలిటిక్స్, అంతర-ఏజెన్సీ సమన్వయంతో సేకరించిన ప్రత్యేక సమాచారంతో, భారీ స్థాయిలో జరుగుతున్న అంతర్రాష్ట్ర పన్ను మోసాల వెనుక ఉన్న కీలక వ్యక్తులపై చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జీఎస్టీ చట్ట ఉల్లంఘనలకు పాల్పడ్డ ఇద్దరు ప్రముఖ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లను డీజీజీఐ అధికారులు అరెస్టు చేశారు. జనవరి 6న జరిగిన ఈ అరెస్టులు పన్ను మోసాల తీవ్రతను మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. మెసర్స్ ఆరెంజ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ప్రయాణికుల నుంచి వసూలు చేసిన రూ.28.24 కోట్ల జీఎస్టీని గడువు ముగిసిన మూడు నెలలు గడిచినా ప్రభుత్వ ఖజానాకు జమ చేయకుండా అక్రమంగా దాచుకున్నట్టు దర్యాప్తులో వెల్లడైంది. అదే విధంగా, మెసర్స్ ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చేతన్ ఎన్ రూ.22 కోట్ల మేర నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసానికి సూత్రధారిగా వ్యవహరించినట్టు డీజీజీఐ గుర్తించింది. ఈ ఇద్దరిపై సీజీఎస్టీ చట్టం నిబంధనల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్టు అధికారులు తెలిపారు. సంఘటితంగా జరుగుతున్న పన్ను మోసాలపై నిరంతర ఒత్తిడి కొనసాగించేందుకు ఈ చర్యలు తీసుకున్నామని డీజీజీఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ స్పష్టం చేసింది. పన్ను చెల్లింపుదారులు చట్టాన్ని గౌరవిస్తూ వ్యవహరించాలని, జీఎస్టీ ఎగవేతకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని డీజీజీఐ హెచ్చరించింది.

## ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిపై విమర్శలను ఖండించిన బీఆర్ఎస్ నేతలు

అల్వాల్: అల్వాల్ బీజేపీ నాయకులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ అల్వాల్ బిఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.అల్వాల్ బీజేపీ నాయకులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పై చేసిన విమర్శలను ఖండిస్తూ అల్వాల్ బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం నుండి నిధుల సమీకరణకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి ఎంతగానో ఉందని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గ సమస్యల పై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి విక్రమార్కుడిలా నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. రైల్వే వలయంలోని సమస్యల పరిష్కారానికి

ఆర్ యూ బి కోసం కృషి చేసారని కేంద్రం నుండి నిధులు సమీకరించి అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. ఏదైనా అనుమానం ఉంటే డిబేట్ కి సిద్ధం అని తెలిపారు.బీజేపీ నాయకులు నిజాలు తెలుసుకోకుండా ఏది పడితే అది మాట్లాడొద్దని హెచ్చరించారు. ఎమ్మెల్యే గురించి తప్పుగా మాట్లాడితే దేనికైనా సిద్ధం అని బీజేపీ నాయకులకు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్లో దొరికితే పనిష్మెంట్ ఇదే!

హైదరాబాద్: గత నెల 31న మైత్రివనం జంక్షన్ వద్ద జరిగిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారు నేడు సామాజిక సేవలో పాల్గొన్నారు. కోర్టు ఆదేశాల మేరకు మొత్తం 18 మంది శిక్ష విధించారు. ఇందులో భాగంగా మైత్రివనం వద్ద సామాజిక సేవ చేస్తున్నారు. మద్యం తాగి వాహనం నడపడం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో పోలీసులు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

## ఐ బొమ్మ రవికి కోర్టులో చుక్కెదురు

### ఐదు కేసుల్లో బెయిల్‌ను తిరస్కరించిన నాంపల్లి కోర్టు

హైదరాబాద్,జనవరి7(ఆర్‌ఎన్ఎ): పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవికి నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. అతడి బెయిల్ పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని రవి కోర్టును ఆశ్రయించాడు. కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అతడికి విదేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే దేశం దాటి వెళ్లిపోయే అవకాశం ఉందని తెలిపారు. విచారణ జరిపిన న్యాయస్థానం రవి బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని ఐ బొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి ఇటీవల నాంపల్లి కోర్టును ఆశ్రయించాడు. ఈ బెయిల్ పిటిషన్లపై బుధవారం నాడు నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తాను హైదరాబాద్ వదిలి వెళ్లనని.. పోలీసు విచారణకు సహకరిస్తానని రవి కోర్టుకు తెలిపారు. ఇకపై పైరసీ చేయనని మొర పెట్టుకున్నాడు. మరోవైపు కేసు దర్యాప్తు దశలో ఉన్నదని పోలీసులు కోర్టుకు తెలిపారు. అలాగే ఇమ్మడి రవికిరవికి పలు దేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం ఐబొమ్మ రవి అభ్యర్థనను తోసిపుచ్చింది. ఐదు కేసుల్లోనూ బెయిల్ ఇచ్చేందుకు తిరస్కరించింది. ఆ బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది.

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి :

### జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. స్వాములు

కొత్తపల్లి: ంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల జిల్లా 3వ మహాసభలు జనవరి 10న పాములపాడు లో జరుగుతున్నాయి ఈ మహాసభలలో ఉపాధి వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు పిలుపునిచ్చారు బుధవారం నాడు మండలంలోని వీరాపురం గ్రామంలో ఉపాధి కూలీలకు జిల్లా మహాసభల కరపత్రాలను పంపిణీ చేసి పనులను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం 1934లో పుచ్చలపల్లి సుందరయ్య గారు ఏర్పాటుచేసి కూలీరెట్ల పెంపు కొరకు సాగు భూములు ఇళ్ల స్థలాల కొరకు సామాజిక సమస్యల పరిష్కారం కొరకు అనేక పోరాటాలను చేసిందని దేశవ్యాప్తంగా కోటి సభ్యత్వం కలిగిన అతిపెద్ద సంఘంగా అవతరించిందన్నారు వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాల వల్ల వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి ఆస్థానంలో వి బి జి రాంజీ చట్టాన్ని తీసుకువచ్చి కూలీలకు తీరని ద్రోహం చేస్తుందని ఆరోపించారు కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేస్తుందని ఉపాధి హామీని

## దాసారం బస్తిలో ఎమ్మెల్యే తలసాని పర్యటన



హైదరాబాద్: మీరు ఎవరికి భయపడొద్దు. మీకు అండగా ఉంటామని మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ దాసారం బస్తీ గుడిసె వాసులకు భరోసా ఇచ్చారు. ఇటీవల సనత్ నగర్ లోని దాసారం బస్తీలో గుడిసె వాసులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి తమ గుడిసెలు ఖాళీ చేయాలని కొంతమంది వ్యక్తులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులతో కలిసి దాసారం బస్తీలో పర్యటించి స్థానిక గుడిసె వాసుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 35 సంవత్సరాల క్రితం బ్రతుకు దెరువు కోసం నగరానికి వచ్చి ఈ ప్రాంతంలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వీరు నగరంలోని వివిధ ప్రాంతాలలో చెత్తను సేకరిస్తూ పారిశుధ్య నిర్వహణ తో పాటు జీవనోపాధి పొందుతున్నారని చెప్పారు. గుడిసెలు ఏర్పాటు చేసిన స్థలం మాది అని ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు వారు, మాదే ఈ స్థలం అంటూ కొందరు ప్రయివేట్ వ్యక్తులు గుడిసె వాసులను ఖాళీ చేయించే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. 2014 లో తాను ఈ ప్రాంతం నుండి ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత గుడిసె వాసులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వచ్చామని గుర్తు చేశారు. సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో విద్యుత్, త్రాగునీటి సౌకర్యం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నో సంవత్సరాల నుండి ఇక్కడే ఉంటూ స్థానికంగా ఓటు హక్కును కూడా కలిగి ఉన్నారని వివరించారు. మీరు అంతా ఐక్యంగా ఉండాలని, ఎవరికి భయపడాల్సిన పని లేదని స్పష్టం చేశారు. మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, అవసరమైతే మీ తరపున న్యాయపోరాటం కూడా చేస్తామని ప్రకటించారు. మీ ఇల్లు, మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా మీతో పాటు మీ పరిసరాలలోని ప్రజలు కూడా ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు.

## ప్రియురాలి మృతి తట్టకోలేక ప్రియుడి ఆత్మహత్య

రంగారెడ్డి: యాచారం మండలం మేడిపల్లిలో దారుణం జరిగింది. 17 ఏళ్ల అమ్మాయి పూజ మంగళవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు, ఆదే గ్రామానికి చెందిన మహేష్ గత కొన్ని సంవత్సరాలుగా ప్రేమించుకున్నట్లు సమాచారం.పూజ కుటుంబ సభ్యులు మహేష్ ఇంటి ముందు ఆందోళన చెయ్యడంతో మహేష్ పరారయ్యాడు. పూజ మరణాన్ని తట్టుకోలేక బుధవారం మహేష్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి చెరువు సమీపంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పూజ కుటుంబ సభ్యులు గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు స్పందించి ప్రియుడు (మహేష్) ని అరెస్ట్ చేసి ఉంటే మరో ప్రాణం బలికాకుండా ఉండేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన అజారుద్దీన్

హైదరాబాద్: దేశంలో క్రికెట్ ఉన్నంత మోజు చెప్పలేనిది. అజారుద్దీన్ లాంటి గొప్ప వ్యక్తిని ఇండియా క్రికెట్ కు హైదరాబాద్ అందించిందని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. వి హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన రాజీవ్ గాంధీ ఆల్ ఇండియా అండర్ 19 టీ-ట్వంటీ క్రికెట్ ఛాంపియన్షిప్ ను క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో అంబర్పేట్ వాటర్ వర్క్స్ గ్రౌండ్ లో టోర్నమెంట్ కు మహ్మద్ అజారుద్దీన్ హజరై హైదరాబాద్, బెంగళూరు టీంలకు టాస్ వేసి పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి అజారుద్దీన్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, అంబర్పేట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు మోతా రోహిత్ పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా మహేష్ కుమార్ గౌడ్ హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్, ఎమ్మెల్యే శ్రీ గణేష్, రోహిన్ రెడ్డి కొద్దిసేపు క్రికెట్ ఆడి సందడి చేశారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్, వి హనుమంతరావు మాట్లాడుతూఆటలకు ఆదరణ చాలా ఉందనీ, ఆటల పట్ల సీఎంకు చాలా మక్కువ ఉందన్నారు.

ప్రభాత
సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక



# ప్రిపేర్.. ప్రాక్టీస్.. పర్ఫార్మ్.. ఇదే నా ఫార్ములా!



తండ్రి కొరియోగ్రాఫర్ కావడమే ఆ ముద్దు గుమ్మకు కలిసొచ్చింది. తనకిష్టమైన నటనలో రాణించేందుకు తోడ్పడింది. ముంబయిలో పుట్టిన సాక్షి సాగర్ మడోల్కర్ బాలీవుడ్ అవకాశాలను అందిపుచ్చుకుంది. తెలుగులో అడపాదడపా ప్రకటనల్లో మెరిసిన ఈ మరాఠీ అందం.. రోషన్ కనకాల హీరోగా వస్తున్న 'మోగ్లీ' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. తొలి చిత్రంతోనే తెలుగువారికి చేరువైన సాక్షి పంచుకున్న కబుర్లు ఇవి.. హీరో విషయానికి వస్తే సుమ కనకాల గారి అబ్బాయి రోషన్ అని తెలిసి చాలా ఎగ్జయిట్ అయ్యాను. సుమగారి యాంకరింగ్‌కి నేను పెద్ద ఫ్యాన్. ఆమె ఎనర్జీ లెవల్స్ సూపర్బ్. నేను ఈ సినిమా ఒప్పుకొన్నప్పుడు నాకు తెలుగు ఒక్క ముక్క రాదు. ఇప్పుడు తెలుగులో మాట్లాడేస్తున్నా! చిన్నప్పుడు సినిమాలు చూసేటప్పుడు చాలా ఆశ్చర్యం కలిగేది. నా ఊహల్లో ఉన్న కథ అలా తెరపై కనిపించడం అద్భుతం అనుకునేదాన్ని. ఎప్పటికైనా నేను కూడా స్క్రీన్‌పై కనిపించాలని చిన్నప్పుడే డిసైడ్ అయ్యాను. అలాగని చదువు ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు. డిగ్రీ పూర్తి చేసిన తర్వాతే.. అవకాశాల కోసం సీరియస్‌గా ప్రయత్నించాను. నేను అమ్మ పొట్టలో ఉన్నప్పటి నుంచే సినిమాలకు దగ్గరగా ఉన్నాను. మా నాన్న సాగర్ మడోల్కర్ కొరియోగ్రాఫర్ కావడంతో.. నా చుట్టూ సినిమా ప్రపంచమే ఉండేది. తెలియకుండానే చిత్రసీమపై అభిమానం ఏర్పడింది. పెద్దగా శ్రమించకుండానే నాన్న నుంచి డ్యాన్స్ వారసత్వంగా అబ్బేసింది. అలాగే యాక్టింగ్ కూడా వచ్చేసింది. కొన్నాళ్ల కిందట ఈ సినిమాకు సంబంధించిన ఓ పోస్టర్ రిలీజ్ చేశాం. అందులో నేను త్రిశూలం పట్టుకొని అమ్మోరులా కనిపిస్తాను. ఆ లుక్‌కి సామాజిక మాధ్యమాల్లో మంచి స్పందన వచ్చింది. చాలామంది భక్తితో నమస్కరిస్తూ కామెంట్ చేశారు. అవి అందించిన బూస్ట్ అంతా ఇంతా కాదు. నటనలో అనుభవం పెరిగే కొద్దీ సవాళ్లు ఎదురవుతాయి. వాటిని ధైర్యంగా స్వీకరించాలి. కొత్త తరహా పాత్రలు చేయాలి. ఆ పాత్రల కోసం మానసికంగానూ సిద్ధమవ్వాలి. పాత్ర లోతు అర్థం చేసుకోగలిగితేనే దానికి న్యాయం చేయగలం అని నేను నమ్ముతాను. ప్రిపేర్, ప్రాక్టీస్, పర్ఫార్మ్.. ఇదే నా ఫార్ములా. తెలుగులో మరిన్ని మంచి సినిమాలు చేస్తాను. తెలుగు ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోవాలని ఉంది. 2021లో 'లైఫ్ ఆఫ్ లైవ్' వెబ్ సిరీస్‌లో చేశాను. 2022లో 'జహా చార్ యార్' సినిమాతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాను. 2024లో 'నమకూల్' వెబ్‌సిరీస్‌లో నటించాను. కొన్ని ప్రకటనలు మినహా.. తెలుగు ఇండస్ట్రీతో నాకు అస్సలు సంబంధం లేదు. 'మోగ్లీ' డైరెక్టర్ సందీప్‌రాజ్ సినిమా కథ చెప్పినప్పుడు చాలా నచ్చింది. కథంతా అడవి నేపథ్యంలో సాగుతుంది. వినోదంతోపాటు భావోద్వేగాలూ బాగా ఉన్నాయనిపించింది. అందుకే వెంటనే ఓకే చెప్పేశాను. షూటింగ్ సమయంలో చాలా ఎంజాయ్ చేశాను. ఈ సినిమా నాకు కొత్త ప్లాట్‌ఫామ్‌ను అందించింది.



# పారితోషికం భారీగా పెంచేసిన సాయిపల్లవి

డాక్టర్ కావాలనుకుని యాక్టర్ అయినవారిలో హీరోయిన్ సాయిపల్లవి ఒకరు. చిన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగింది. ఈమె మలయాళంలో నటించిన ప్రేమమ్ అనూహ్య విజయాన్ని సాధించింది. ఆ తర్వాత ఈ నేచురల్ బ్యూటీకి తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలు ఎర్ర తివాచీ పరిచాయి. మంచి క్లాసికల్ డ్యాన్సర్ అయిన సాయిపల్లవి మొదటినుంచి గ్లామర్‌ను దరి చేరనీయకుండా జాగ్రత్త పడుతూ పక్కింటి అమ్మాయి ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. అంతేకాకుండా ఈమె నటించిన చిత్రాలు మంచి విజయాన్ని సాధిస్తుండటంతో బోలెడంత క్రేజ్ వచ్చింది. తెలుగులో నాగచైతన్యకు జంటగా నటించిన తండేల్, తమిళంలో శివకార్తికేయన సరసన నటించిన అమరన్ ఘన విజయాలు సాధించడంతో ఆమె రేంజ్ మరింత పెరిగింది. దీంతో ఈమె బాలీవుడ్‌లోనూ అడుగుపెట్టింది. అక్కడ రెండు భాగాలుగా తెరకెక్కుతున్న రామాయణ చిత్రంలో సీతగా నటిస్తోంది. దాంతో పాటు మరో హిందీ చిత్రంలోనూ నటించే అవకాశం వరించిందని సమాచారం. కొంత గ్యాప్ తర్వాత దక్షిణాది చిత్రంలో నటించేందుకు సిద్ధమవుతోంది సాయిపల్లవి (%ఖుఱ ⁄ుఖశ్రీశ్రీఖుజఱ%). రజనీకాంత్ హీరోగా కమల్ హాసన్ తన రాజ్ కమల్ ఫిలిం ఇంటర్నేషనల్ పతాకంపై నిర్మించనున్న చిత్రంలో సాయిపల్లవి నటించనున్నారని లేటెస్ట్ టాక్. ఈ మూవీలో నటించేందుకు ఆమె అత్యధికంగా రూ.15 కోట్ల పారితోషికం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. మరి ఇదెంతవరకు నిజమన్నది తెలియాల్సి ఉంది.

# శంకర్ డైరెక్షన్‌లో నటించేందుకు సూర్య గ్రీన్ సిగ్నల్!

ఏ రంగంలోనైనా జయాపజయాలు సహజం. అయితే ఒకటీరెడు అపజయాలతో సినీ ప్రముఖుల పేరు తగ్గిపోదు. దర్శకుడు శంకర్ తొలి చిత్రం జెంటిల్‌మెన్‌తోనే ఘన విజయాన్ని సాధించారు. ఆ తర్వాత ముదల్వన్, బాయ్స్, ఇండియన్, రోబో, నన్బన్ (స్నేహితులు), అన్నియన్ (అపరిచితుడు), శివాజీ ఇలా వరుసగా బ్రహ్మాండమైన చిత్రాలతో తమిళ సినిమాను భారతీయ చిత్రాల స్థాయికి తీసుకెళ్లారు.

**బాక్సాఫీస్ ఫెయిల్యూర్స్**

అయితే ఇటీవలి కాలంలో ఆయన చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఇండియన్ 2, గేమ్ ఛేంజర్ నిరాశపర్చాయి. ఇకపోతే ఈసారి శంకర్ చారిత్రక కథను తెరకెక్కించేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం. వేల్పారి అనే నవల ఆధారంగా శంకర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారట. అందుకు సంబంధించిన ప్రీపొడక్షన్ కార్యక్రమాలు కూడా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో హీరో సూర్య నటించే అవకాశం ఉన్నట్లు లేటెస్ట్ టాక్. ఈమేరకు చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. సూర్య ఇంతవరకు శంకర్ దర్శకత్వంలో నటించనేలేదు. దీంతో వేల్పారి చిత్రంలో సూర్య నటిస్తే కచ్చితంగా ఈ చిత్రానికి మంచి క్రేజ్ రావడం ఖాయం. మరి ఈ ప్రచారంలో నిజమెంతో చూడాలి! ప్రస్తుతం సూర్య నటించిన కరుప్పు త్వరలో రిలీజ్ కానుంది. అలాగే తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి డైరెక్షన్‌లో ఓ సినిమా చేస్తున్నారు. దీని తర్వాత మలయాళ దర్శకుడితో ఓ మూవీ చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది.





# ఇద్దరు పిల్లల సంతానం.. ఇప్పుడు ఎంగేజ్‌మెంట్ అయిందన్న నటుడు

బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ తన ఎంగేజ్‌మెంట్ అయిపోయిందని వెల్లడించాడు. ప్రియురాలు గాబ్రియెల్లా డెమట్రాయిడ్స్‌తో తన నిశ్చితార్థం జరిగిందని తెలిపాడు. ఈ విషయాన్ని రియా చక్రవర్తి చాప్టర్ 2 అనే పాడ్‌కాస్ట్‌లో వెల్లడించాడు. ఈ పాడ్‌కాస్ట్‌కు అర్జున్ ప్రేయసి గాబ్రియెల్లాతో కలిసి హాజరయ్యాడు. మాకింకా పెళ్లి కాలేదు. ఆరేళ్లుగా డేటింగ్ అదెప్పుడు జరుగుతుందో ఎవరికి తెలుసు? అని గాబ్రియెల్లా అంది. అందుకు అర్జున్ వెంటనే.. కాకపోతే మా నిశ్చితార్థం మాత్రం జరిగిపోయింది అన్నాడు. అలా నిశ్చితార్థం విషయాన్ని తొలిసారి బయటపెట్టారు. అంటే ఆరేళ్లుగా డేటింగ్ చేసుకుంటున్న వీరు ఎట్టకేలకు పెళ్లి చేసుకోబోతున్నారన్నమాట!! కాగా అర్జున్ రాంపాల్.. 1998లో నిర్మాత మెహర్ జెసియాను పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కూతుర్లు సంతానం. దంపతుల మధ్య భేదాభిప్రాయాలు రావడంతో 2018 మేలో భార్యాభర్తలు విడిపోతున్నట్లు ప్రకటించారు. మరుసటి ఏడాది విడాకులు తీసుకున్నారు. అదే ఏడాది నటి గాబ్రియెల్లాతో ప్రేమలో పడటంతో పాటు ఆమెను గర్భవతిని చేశాడు అర్జున్. అలా పెళ్లికి ముందే వీరు తల్లిదండ్రులు కూడా అయ్యారు. ఈ జంటకు ఇద్దరు కుమారులు సంతానం. గాబ్రియెల్లా 16 ఏళ్లకే మోడలింగ్ చేసింది. పలు మ్యూజిక్ వీడియోల్లో నటించింది. ఇష్క్ ఝుమేలా అనే హిందీ మూవీలో అర్జున్–గాబ్రియెల్లా కలిసి నటించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.